W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

30-9-2025



04

## మోగిన స్థానిక ఎన్నికల నగారా

ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికల నగారా సోమవారం మోగింది. స్థానిక ఎన్నికలకు సంబంధించిన జడ్పీటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్ల రిజర్వేషన్లను జిల్లా ఎన్నికల అధికారులు ఖరారు చేసి ప్రకటించడం జరిగింది.

# పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు!

## ప్రభుత్వం ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయని, ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైందని తెలిపారు. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాల్ చేశారని, అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుందని.. ఆ తీర్పును స్వాగతిస్తూ.. కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తా మని స్పష్టం చేశారు. గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు.



పాలేరు, మహా

03



07

## గలీజ్ బస్టాండ్ పై స్పందించిన ఎమ్మెల్యే

### మహా దినపత్రిక కథనానికి స్పందన

భద్రాద్రి జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ సమస్యలకు నిలయంగా నిలిచిన విషయం అందరికీ తెలిసిందే. బస్టాండ్ సమస్యలపై ఈనెల 28వ తేదీన మహా దినపత్రికలో "గలీజ్ బస్టాండ్" అనే కథనం ప్రచురితమైన విషయం పాఠాలకు విధితమే. ఈ కథనం సోషల్ మీడియాలో హల్ చల్ అయింది.



05

## విద్యార్థులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

వృత్తివిద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థులు సర్టిషి కెట్లకోసం కాకుండా వృత్తి నైపుణ్యాన్ని పెంచు కునే దిశగా శ్రమించాలని అప్పుడే ఉద్యోగ ఉపాధి అవకా శాలు మెరుగుపడ తాయని కొత్తగూ డెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.



02

## మణుగూరులో హైనా సంచారం?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో హైనా అనే వన్యప్రాణి సంచారం కలకలం రేపుతోంది. పట్టణంలోని సిఎస్పి కాటా ప్రాంతం లో లారీ యార్డు సమీపంలో రాత్రి వేళ లారీ డ్రైవర్లకు హైనా క్రూర మృగం తారన పడ్డట్టు సమాచారం.

మహా పత్రిక
ANN తెలుగు

# మణుగూరులో హైనా సంచారం?

## సిపిస్పి కాటా వద్ద కలకలం..


లారీ యార్డ్ సమీపంలో గుర్తించిన అడుగులు



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో హైనా అనే వన్యప్రాణి సంచారం కలకలం రేపుతోంది. పట్టణంలోని సిపిస్పి కాటా ప్రాంతం లో లారీ యార్డు సమీపంలో రాత్రి వేళ లారీ డ్రైవర్లకు హైనా క్రూం మృగం తారస పడ్డట్టు సమాచారం. ఈ ఘటనతో డ్రైవర్లు, క్లీనర్లు భయాందోళనలకు గురవుతున్నారు. లారీ యార్డు వద్ద రాత్రి 11 గంటల ప్రాంతంలో యార్డు వద్ద వాహనాలు నిలిపిన డ్రైవర్లు, సహాయకులు ఆ ప్రాంతం లో ప్రత్యేకమైన అడుగుల చిహ్నాలను పరిశీలించగా అవి సాధారణంగా కనిపించకపోవడంతో అప్రమత్తమ య్యారు. కొందరు డ్రైవర్లు పెద్ద మృగం కదలాడుతున్నట్లు గమనిం చారని చెబుతున్నారు. సమా చారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని అడు గుల చిహ్నాలను పరిశీలించారు. అవి హైనా వన్య ప్రాణి లేదా తోడేలు అడుగులుగా ఉన్నాయని ప్రాథ మికంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మణుగూరు పరిసర అటవీ ప్రాంతాల నుంచి పట్టణంలోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

### ప్రజలకు హెచ్చరిక

**పట్టణ పరిసరాల్లో రాత్రి వేళల్లో జాగ్రత్తలు తీసుకోవాలని, ఒంటరిగా అటవీ ప్రాంతాల దారుల్లో ప్రయాణించవద్దని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. గృహ పశు వులను బంధించి ఉంచాలని, వన్యప్రాణి కదలికలు గమనిస్తే వెంటనే అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు.**

### లారీ డ్రైవర్లలో ఆందోళన

**లారీ యార్డు పరిసరాల్లో వందలాది వాహనాలు నిలిపి ఉంచుతారు. రాత్రి పూట డ్రైవర్లు, క్లీనర్లు వాహనాల వద్దే బస చేస్తారు. ఇలాంటి సమయంలో హైనా సంచారం ఉండటంతో వారు రాత్రిపూట బయటకు వెళ్లేందుకు భయపడుతున్నట్లు చెబుతున్నారు. మణుగూరు పట్టణంలో వన్యప్రాణి సంచారం మరింత ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు.**

# మొండికుంటలో ఘనంగా సద్దుల బతుకమ్మ



**అశ్వాపురం, మహా:** మొండికుంట ఇక నేడు బతుకమ్మ పండుగలో భాగంగా చివరి రోజైన సద్దుల బతుకమ్మతో పండుగ ముగియనుంది. 9వ రోజు సద్దుల బతుకమ్మను నిర్వహించే మహిళలు 9 దొంతరలుగా బతుకమ్మను పేర్చి, అంతా ఒకచోట చేరి ఆడి పాడి బతుకమ్మలను గంగమ్మ లో నిమజ్జనం చేస్తారు. కులాలకు అతీతంగా, పేద ధనిక తారతమ్యం లేకుండా, చిన్న పెద్ద అందరూ కలిసి ఘనంగా జరుపుకునే పండుగ ఈ బతుకమ్మ పండుగ. నేడు సద్దుల బతుకమ్మ నాడు తంగేడు, గునుగు, కట్ల, చేమంతి, బంతి, మల్లె, మొల్ల, మొగలి, సంపెంగ, కలువ, తామర వంటి పూలతో బంగారు బతుకమ్మను పేర్చి సాంప్రదాయబద్ధంగా గౌరమ్మను పూజిస్తారు. రాగిపళ్ళెంలో తంగేడు ఆకులు అమర్చి వాటిపై తంగేడు పూల కట్టలు పేర్చి, మధ్య మధ్యలో ఇతర పూలను వినియోగిస్తూ చాలా అందంగా బతుకమ్మను పేరుస్తారు. దానిపై పసుపుతో గౌరమ్మను తయారు చేసి పెడతారు. ఇలా తయారు చేసిన బతుకమ్మను పూజించి, సాయంత్ర సమయంలో ఆడబిడ్డలు అందరూ పట్టు చీరలు ధరించి అందంగా ముస్తాబై ఒక చోటకు చేరుతారు. బతుకమ్మలను మధ్యలో పెట్టి ఆడి పాడి బతుకమ్మను చివరకు గంగమ్మ చెంతకు చేరుస్తారు. ఆపై గౌరమ్మకు నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని మహిళలు అందరూ పంచు కుంటారు. దీంతో బతుకమ్మ సంబరాలు ముగుస్తాయి.




# సింగరేణి జేవియర్ ఓసిలో ముందస్తు దసరా సంబరాలు

**సత్తుపల్లి, మహా:** మండల పరిధిలోని సింగరేణి జలగం వెంగళరావు ఉపరితల గని కార్యాలయంలో దేవి నవరాత్రుల వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి సింగరేణి కార్మికులకు, కార్మిక కుటుంబాలకు విందు భోజనం వడ్డించారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి తమ వృత్తి ధర్మం నిర్వహిస్తున్న కార్మికులకు దుర్గామాత తోడుగా ఉండాలని ఆకాంక్షిస్తూ సింగరేణి యాజమాన్యానికి, కార్మికులకు, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జే.వి.యర్ ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, ఎస్.ఓ.యం బి.రాజేశ్వరరావు, ఎస్.ఓ.ఎం జి.కళ్యాణ్ రామ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ డి.శ్రీనివాసరావు, సంక్షేమ అధికారి కే.దేవదాసు, ఎస్.ఈ ఎం.శ్రీనివాస్, జి.పూర్ణచంద్రరావు, యూనియన్ ప్రతినిధులు జి.నరసింహారావు, ఎస్.సుధాకర్, టి.క్రాంతి, బి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణ మృతదేహానికి నివాళి



**బోనకల్ మహా:** బోనకల్ మండల కేంద్రంలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన మాదినేని రాధాకృష్ణ శనివారం రోజున మృతి చెందారు. మాదినేని రాధాకృష్ణ మృతదేహాన్ని సోమవారం నా సొంత గ్రామమైన గోవిందాపురం ఎల్ గ్రామానికి మృతదేహాన్ని తీసుకుని రావడం జరిగింది. సంఘటన విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు మాదినేని రాధాకృష్ణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భౌతిక దేహానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. మాదినేని రాధాకృష్ణ హైదరాబాద్ నాంపల్లి కోర్టులో సివిల్ జడ్జ్ గా విధులను నిర్వహిస్తున్నారని వారి కుమారుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు స్వామి దాసు బాలకృష్ణ పుల్లయ్య మనోజ్ కుమార్ మస్తాన్ సుందర్ రావు నరసింహారావు వీరయ్య వెంకటేశ్వర్లు గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# సింగరేణి ఎంపీటీసీ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించాలి



**కారేపల్లి, మహా:** మండల కేంద్రంలోని సింగరేణి గ్రామపంచాయతీలో ఎస్సీ సామాజిక వర్గం జనాభా అధికంగా ఉందని పంచాయతీలోని రెండు ఎంపీటీసీ స్థానాల్లో ఒకదానిని ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే లో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సింగరేణి మండలం లో 16 ఎంపీటీసీలలో ఒక స్థానం కూడా ఎస్సీలకు కేటాయింపు జరగలేదని వినతిలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు ఆదెర్ల రాములు, సింగరేణి మండల కన్వీనర్ బోగిళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

FOLLOW: @ANNTELUGU
30-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# మీకు బతుకమ్మ..
# నాకు బతుకు దెరువు

**అశ్వాపురం.మహా:** మొండికుంట బతుకమ్మలాడే చోట బుగ్గలు అమ్ముకుంటున్న ఓ యువకుడు యువకుడు, తన కుటుంబం కడుపు నింపుకోవడానికి బుగ్గలు అమ్ముతున్న యువకుడు



## పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తే
# చర్యలు తప్పవు!

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు

- అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు
- గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు... అభ్యర్థులకు బలమవుతాయి

**కూసుమంచి, మహా:** మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ... కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు,



రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. “ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి” అని అన్నారు. గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు” అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

## చిరంజీవికి బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి

### లేదంటే ప్రతిఘటన తప్పదు.. మద్దెల శివకుమార్ హెచ్చరిక



**కొత్తగూడెం టౌన్, మహా:** మెగాస్టార్ చిరంజీవికి బాలకృష్ణ బే షరతుగా క్షమాపణ చెప్పాలని మై టీ మెగాస్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో చిరంజీవిని కించపరిచే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే సినీ నటుడు బాలకృష్ణ తీరు సరైంది కాదంటూ మద్దెల శివకుమార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీలో అందరి సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ను సైకో గాడు అని మాట్లాడడం సహించరానిదన్నారు. అసెంబ్లీలో చిల్లర పదజాలాన్ని ఉపయోగించిన బాలకృష్ణపై స్పీకర్ చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే బాలకృష్ణ మెగాస్టార్ చిరంజీవికి, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని లేకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని అంతేకాకుండా ఇటీవల కేంద్ర ప్రభుత్వం బాలకృష్ణ ఇచ్చిన గౌరవప్రదమైన పద్మభూషణ్ అవార్డును కూడా తిరిగి వెనక్కి తీసుకోవాలని మై టీ మెగాస్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్ చేశారు. బాలకృష్ణ తీరును ఖండించిన వారిలో సంఘ నాయకులు అపరబాలు అల్లిశంకర్, ప్రముఖ సంగీత దర్శకులు మారపాక కృష్ణస్వామి, సినీ నటులు చిత్రపురి సొసైటీ కార్యదర్శి తాండూరు ధనరాజ్, స్వర సంగీత విద్వాన్ కలవల రాందాస్, చింతల చిరంజీవి, డాక్టర్ రవి జోసెఫ్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ నగర్‌లో మాసోత్సవాల్లో బతుకమ్మ



**తల్లాడ,మహా:** తల్లాడ మండలంలో అంబేద్కర్ నగర్ గ్రామంలో పోషమాసోత్సవాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. బతుకమ్మలను అందంగా తీర్చిదిద్ది ఆటలు ఆడారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి హాజరై మాట్లాడుతూ ఆకుకూరలు అధికంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణీలు సరైన ఆహారం తీసుకుని రక్తహీనత పట్ల అవగాహన కలిగి ఉండాలని వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, పాల్గొన్నారు.

## విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి



**భద్రాద్రి బ్యూరో, మహా:** ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం అమలులో భాగంగా జిల్లా పంచాయతీల సమగ్రాభివృద్ధి కోసం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఆది కర్మయోగి కార్యక్రమం క్రింద ఉన్న 130 గ్రామ పంచాయతీలలో విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడం అత్యవసరమని స్పష్టంచేశారు. గ్రామాల అభివృద్ధి కోసం బోర్వెల్ మరమ్మతులు, కొత్త బోర్వెల్‌లు, రోడ్లు, వాటర్ ట్యాంకులు, విద్యుత్ సదుపాయాలు, వ్యవసాయ ఆధునికీకరణ, డ్రోన్ల వినియోగం, ట్రాక్టర్లు, వాటర్ సెట్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, విద్యార్థుల కోసం డైనింగ్ హాల్స్, వైద్య సౌకర్యాలు, గ్రామాలలో పంట విస్తీర్ణం వివరాలు వంటి అంశాలను చేర్చి నివేదికలు సమర్పించాలని సూచించారు.సెప్టెంబర్ 30వ తేదీలోగా అన్ని గ్రామ పంచాయతీలలో ఆదిశేవా కేంద్రాలను ప్రారంభించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియను ఐటీడీఏ పీవో రాహుల్ పర్యవేక్షించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం సంబంధిత శాఖలు పరస్పర సమన్వయం కలిగి ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా సమయపాలనతో కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## వివాహ రిసెప్షన్ వేడుకలో సండ్ర

**తల్లాడ, మహా:** తల్లాడ మండలం వెంకటగిరి క్రాస్ రోడ్ ఆర్ బి గార్డెన్ లో సోమవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ ఖాసీం బాబు కుమారుడి రిసిప్షన్ లో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీర పాల్గొని యూసుఫ్ పాషా ని ఆశీర్వదించి ,శుభాకాంక్షలు తెలియజేసినారు.



# మోగిన స్థానిక ఎన్నికల నగారా

## రిజర్వేషన్లు ఖరారు.. అసంతృప్తి లో ఆశావాహులు



**జూలూరుపాడు, మహా:** ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికల నగారా సోమవారం మోగింది. స్థానిక ఎన్నికలకు సంబంధించిన జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్ల రిజర్వేషన్లను జిల్లా ఎన్నికల అధికారులు ఖరారు చేసి ప్రకటించడం జరిగింది. కానీ స్థానిక ఎన్నికల పదవులపై ఇన్నాళ్లు ఆశలు పెంచుకొని హడావిడి చేసిన ఆశావాహులకు అధికారులు ప్రకటించిన రిజర్వేషన్లు తీవ్ర నిరాశపరిచాయి. “అనుకున్నదొక్కటి.. అయ్యింది ఒక్కటి.. బోల్తా కొట్టిందిరో బుల్ బుల్ పిట్ట.. అన్నచందంగా ఆశావాహులు తీవ్ర అసంతృప్తిలో మునిగిపోయారు. దీంతో మండలంలో ఎన్నికల సందడే కనిపించ కుండా పోయింది. ప్రకటించిన రిజర్వేషన్ల ప్రకారం జూలూరుపాడు జడ్పిటిసి బిసి జనరల్, ఎంపీపీ ఎస్టీ జనరల్, పది ఎంపీటీసీ స్థానాలకు కాకర్ల, నర్సాపురం, గుండెపుడి ఎస్టీ జనరల్ కి కేటాయించగా జూలూరుపాడు, వెంగన్నపాలెం ఎస్టీ మహిళ కు, మాచినపేట, కొమ్ముగూడెం, పాపకొల్లు ఓసి జనరల్ కి కేటాయించగా కొత్తూరు, కొమ్ముగూడెం ఓసి మహిళకు కేటాయించడం జరిగింది. అదేవిధంగా మండలంలో మొత్తం 24 గ్రామ పంచాయతీలలో అనంతారం, అన్నారపాడు, గాంధీనగర్, గుండ్లరేవు, కొత్తూరు, మాచినేనిపేట, మాచినేనిపేట తండా, పాపకొల్లు, సాయిరాం తండా, సూరారం, వినోబానగర్, వెంగన్నపాలెం గ్రామ పంచాయతీలు ఎస్టీ జనరల్ కు కేటాయించగా, బేతాలపాడు, బొజ్జా తండా, చింతలతండా, గుండెపుడి, గురవాగు తండా, జూలూరుపాడు, కాకర్ల, కరివారిగూడెం, కొమ్ముగూడెం, నల్లబండ బోడు, పడమట నర్సాపురం, శంభుని గూడెం గ్రామ పంచాయతీలు ఎస్టి మహిళలకు కేటాయించడం జరిగింది. అదే విధంగా అన్ని గ్రామ పంచాయతీల వార్డుల రిజర్వేషన్లు కూడా ప్రకటించడం జరిగింది. జడ్పిటిసి మొదలుకొని వార్డుల వరకు అన్ని రిజర్వేషన్లు రొటీషన్ పద్ధతిలో మారిపోవడం వలన రిజర్వేషన్లు ఆశావాహులకు తీవ్ర అసంతృప్తిని మిగిల్చాయని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

# ప్రతీ స్థానంలో బీఆర్ఎస్ పోటీ చేస్తుంది

## కలిసొచ్చే పార్టీలతో స్థానిక బరిలో ముందుకు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 మహా:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం అత్యవసర సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసినందున్న ఎన్నికలకు ప్రతీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని సూచించారు. మండలం లోని అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు పోటీ చేస్తుందని తెలిపారు. అదే క్రమంలో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు బీఆర్ఎస్ తో కలిసొచ్చే పార్టీలతో పొత్తు కు సిద్ధమని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలలో సత్తా చాటేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఓట్ల ను అభ్యర్ధించాలని సూచించారు. ఈ



సమావేశంలో పార్టీ నాయకులు కోటి సైదారెడ్డి, శాఖమూరి సతీష్, వి.శ్రీనివాసరావు, కాసాని నాగేశ్వరరావు, మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, యాతాకుల భాస్కర్, సొడేపొంగు ప్రశాంత్, వాజీద్, షేక్ హుస్సేన్, గడ్డం లక్ష్మయ్య, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.





# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధపూజ

**కొత్తగూడెం టౌన్, మహా:** లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం ఏరియాలో ఉన్న జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు దసరా నవరాత్రుల సందర్భంగా సోమవారం ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్, సీఐలు, ఆర్ఐలు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులు సిబ్బందికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులు సిబ్బందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమ దందాలపై విచారణ జరిపించాలి



**కొత్తగూడెం టౌన్, మహా:** కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక కంకర మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇసుక గ్రావెల్ కంకరకు అనుమతులు లేకున్నా కాంట్రాక్టర్లు ప్రభుత్వ పనులలో అక్రమ పద్ధతిలో దొడ్డిదారిన రవాణా చేసుకుంటూ పనులు చేస్తున్నారని ఆరోపించారు. స్టాక్ పాయింట్లు ఏర్పాట్లు చేసుకొని మరి ఇసుక కంకర దందా చేస్తున్న మమ్ముళ్ళ మత్తుకు అలవాటు పడిన కొంతమంది మైనింగ్ ఫారెస్ట్ రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. ఫిర్యాదులు వచ్చినప్పుడు నాలుగు రోజులు హడావుడి చేయడం తర్వాత అటువైపున కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఎవరు ఎన్నికల్లో గెలిచిన ఇసుక ర్యాంప్ లు నడవకుండా ఉద్దేశపూర్వకంగా కుట్రలు చేసి లక్షల రూపాయలు నెలవారీ మమ్ముళ్ళు వసూలు చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి పడేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో మురళి, సోనూ తదితరులు పాల్గొన్నారు.

# యూసఫ్‌ను ఆశీర్వదించిన కొమ్మినేని తాతా భాస్కర్



**తల్లాడ, సెప్టెంబర్, 29(మహా):** తల్లాడ మండలంలోని రంగ మందిరం గ్రామానికి చెందిన షేక్ బాబు ఖాన్ కుమారుడు యూసుఫ్ రిసెప్షన్ వేడుక సోమవారం ఆర్మీ గార్డెన్లో నిర్వహించారు. ఈ వేడుకకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరావు(కేవీ), సిపిఎం నాయకులు తాతా భాస్కరరావు, మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, అయినాల రామలింగేశ్వర రావు హాజరై నూతన వరుడుకు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో శీలం కరుణాకర్ రెడ్డి, కూచిపూడి వెంకటేశ్వరరావు పులి వెంకట నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంఖుస్థాపన



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 మహా:** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం మండలం లో పర్యటించారు. మండలం లోని అమ్మగూడెం లో బీటీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. కొరట్లగూడెం, గువ్వలగూడెం లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. కోనాయిగూడెం, నేలకొండపల్లి గ్రామాలలో సీసీ రోడ్ల కు శంఖుస్థాపన చేశారు. పలువురు మంత్రి ని కలిసి వివిధ సమస్యల పై విన్నవించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, బొందయ్య, అడపాల రామారావు, నల్లాని మల్లిఖార్జునావు. రాయపూడి నవీన్, నంబూరి రామారావు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి

- ఏటీసీలు విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు దోహదం
- ఏటీసీల రూపకల్పనకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- రుద్రంపూర్లో ఏటీసీని ప్రారంభించిన ఎమ్మెల్యే





**భద్రాద్రి బ్యూరో, మహా:** వృత్తివిద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థులు సర్టిఫికెట్లకోసం కాకుండా వృత్తి నైపుణ్యాన్ని పెంచుకునే దిశగా శ్రమించాలని అప్పుడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుప డతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ఏరియా 4 ఇంక్లైన్లో అధునాతన సాంకేంతిక కేంద్రం(ఏటీసీ)ని సోమవా రం అయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ వృత్తివిద్యను అభ్యసించే విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు ఏటీసీలు దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల యువతకు విద్యార్థులకు ఏటీసీలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఐటిఐలను ఏటిసీలుగా మారుస్తూ విద్యార్థులను టెక్నాలజీ రంగంలో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఇది నైపుణ్య శిక్షణ విస్తరణలో ఒక కీలక అడగని అభినందించారు. ఏటిసీల ద్వారా యువతకు పారదర్శకమైన శిక్షణ అందించడం ద్వారా రాష్ట్రము టెనాలజీ హబ్ గా అభివృద్ధి సాధిస్తుందన్నారు. కేంద్రాన్ని యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, నాయకులు తోట రాజు, ప్రిన్సిపాల్ గౌనెల రమేష్, అధికారులు శోభన్ బాబు, బి.రాము, నర్మద, ఐటిఐ సిబ్బంది పాల్గొన్నారు.



## అక్టోబర్ 3న దసరా సెలవు ప్రకటించాలి..

**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మణుగూరులోని అన్ని మైన్స్, డిపార్టుమెంట్ల వద్ద సోమవారం దసరా సెలవులు అక్టోబర్ 3న ప్రకటించాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మణుగూరు ఏరియా బ్రాంచ్ సెక్రటరీ రాంగోపాల్ మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీన మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగ ఒకే రోజున రావడంతో అక్టోబర్ 3వ తేదీని దసరా సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. తెలంగాణలో దసరా పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని, సింగరేణి ఉద్యోగులు కూడా అమ్మవారిని కొలుస్తూ నిర్దేశిత లక్ష్య సాధనలో ఆటంకం లేకుండా పనిచేస్తారని పేర్కొన్నారు. ఇరు ముఖ్యమైన సందర్భాలు ఒకే రోజున రావడం వల్ల కార్మికుల అభ్యర్థన మేరకు అక్టోబర్ 3న దసరా సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇప్పటికే ఆగస్టు 9వ తేదీన సీఎండీకి గుర్తింపు కార్మిక సంఘం లేఖ రాసిందని, సోషల్ మీడియాలో కూడా కార్మికులు ఒకే మాటగా అక్టోబర్ 3వ తేదీన సెలవు కావాలని కోరుతున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ గోలి గంగాధర్రావు, ఆవుల నాగరాజు, పిట్ సెక్రటరీ జి శ్రీనివాస్, ఆంథోని రవి, సాయి ప్రకాష్ చారి, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ దాట్ల సందీప్, సుదీప్తు, కె రవి, కొండ రవిశంకర్, సుధాకర్, వీఎం రెడ్డి, జి నాగభూషణం, ఉ శివ, పరమేశ్, నరహరి, వి సందీప్, బీవీ సత్యనారాయణ, వలి, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ సంబరాలలో తులిసమ్మ

**టేకులపల్లి - మహా:** తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఎక్కడ లేని విధంగా పూలను పూజించే పండుగ బతుకమ్మ ఈ పండుగను తన 92వ యాట బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న గుండ్లపల్లి తులిసమ్మ నెహ్రూ నగర్ బస్తి ఆడబిడ్డలు తొమ్మిది రోజులు ఘనంగా తీరక పూలతో పూజించి ఆడి పాడి చివరి రోజు పారే ప్రవాహ నీటిలో బతుకమ్మను వదిలి బతుకు బాగు చేయమ్మానే నానుడితో బతుకమ్మను పూజిస్తారు ఆడబిడ్డలు ఈ సాంప్రదాయం పూర్వకాలం నుండి ఉన్న నేడు ఈ పండుగకు ఇంకా ప్రాచుర్యం పొంది ఆడబిడ్డలలో భక్తి భావజాలం పెరుగుతుంది.



## సద్దుల బతుకమ్మ సందడి



**మణుగూరు, మహా:** పూల పండుగ సద్దుల బతుకమ్మతో మణుగూరు మండలం ఉత్సాహొత్సాహాలతో ముస్తాబైంది. ఆధ్యాత్మికత, ఆనందం నిండిన వాతావరణంలో మణుగూరు మండలంలోని గ్రామాలు బతుకమ్మలతో కళకళలాడుతున్నాయి. ఈ క్రమంలో దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా ఆధ్వర్యంలో ఉత్తమ బతుకమ్మలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. మండల పరిధిలోని 14 గ్రామపంచాయతీలలో నిర్వహించిన పోటీల్లో ఎంగిలిపూల బతుకమ్మ నుంచి నేటి సద్దుల బతుకమ్మ వరకు అత్యుత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి మహిళలకు చీరలు, విలువైన బహుమతులు అందించారు. బతుకమ్మల చుట్టూ పూలతో చేసిన శోభ, మహిళల బతుకమ్మ పాటల గోల, గ్రామాల ఆధ్యాత్మిక వైభవం సందడి వాతావరణం మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా గంటా రాధా మాట్లాడుతూ%ఔ% బతుకమ్మ పూలతో చేసే పండుగ మాత్రమే కాదు, తెలంగాణ సాంస్కృతిక గర్వకారణం. మహిళల ఆరాధన, భక్తి, ఆనందానికి ప్రతీక. ఈ పండుగను దానధర్మం తోడైతే పూర్ణత్వం సంతరించుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో దానధర్మ ట్రస్ట్ సభ్యులు, పగిడేరు, శాంతినగర్, అన్నారం, అశ్వాపురం గ్రామాల ప్రజలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. బతుకమ్మ చుట్టూ పల్లెసీమలో ఆధ్యాత్మికత, పూల వాసనల సందడి నిండిపోగా, మహిళలు ఆనందోత్సాహాలతో పాటలు పాడుతూ బతుకమ్మను ఆడారు.

# ముందడుగుకే సన్నద్ధం!

- స్థానిక పోరుకు సై
- నోటిఫికేషన్ విడుదల
- ఏజెన్సీలో ఊపందుకున్న చర్చలు
- గెలుపే లక్ష్యంగా వ్యూహరచనలు

**భద్రాద్రి బ్యూరో, మహా:** స్థానిక ఎన్నికల నిర్వహణలో ఎలాంటి జాప్యం లేకుండానే ముందుకెళ్లాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ మేరకు ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ సైతం విడుదల చేసింది. అక్టోబర్ 9న స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నది. రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 23, 27న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు. అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. వంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిధిలో జడ్పీచైర్మన్, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచు, వార్డు స్థానాలకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను అధికార యంత్రాంగం పూర్తి చేసింది. పూర్తి ఏజెన్సీ జిల్లా అయినందున అత్యధిక స్థానాలు ఎస్టీలకు కేటాయించారు. అయితే జిల్లా పరిషత్ చైర్మన్ పీఠాన్ని మాత్రం జనరల్ అభ్యర్థులకు రిజర్వ్ అయింది. జిల్లా ఆవిర్భావం తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో మాత్రం ఈ స్థానం ఎస్టీలకు రిజర్వ్ అయిన విషయం తెలిసిందే. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో అధికారులు ముందుగానే స్థానిక పోరుకు సర్వం సిద్ధం చేశారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు జిల్లా అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. అన్ని గ్రామాల్లో ఎంపీటీసీ ఓటర్ల తుది జాబితాలను అందుబాటులో ఉంచారు. మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేష న్లు, ఇతర ఏర్పాట్లపై అధికారులు నెలరోజులుగా కసరత్తు చేశారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బందిని, బ్యాలెట్ బాక్సులను, పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. జిల్లాలో 22 మండలాలు ఉండగా తొలి విడతలో 12, రెండో విడతలో 10 మండలాల్లో పోలింగ్ జరగనుంది. జిల్లాలో 22 జెడ్పీటీసీ, 233 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా 6,69,048 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 3,25,045, మహిళలు 3,43,979, ఇతరులు 24 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఎట్టకేలకు పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కావడం ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఏజెన్సీ గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. అంతేకాకుండా గెలుపే లక్ష్యంగా వ్యూహరచనలు సైతం మొదలుపెట్టడం గమనార్హం.



## గందరగోళంగా తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు

**చింతకాని, సెప్టెంబర్ 29 మహా:** చింతకాని మండలం రాఘవాపురం గ్రామంలో ఒకే ఒక ఎస్సీ కుటుంబం నివసిస్తుంది. ఆ కుటుంబంలో తల్లి, కుమారుడు మాత్రమే ఉంటున్నారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ గ్రామ సర్పంచ్ – ఎస్సీ మహిళ, 2వ వార్డు – ఎస్సీ మహిళ, 4వ వార్డు – ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ అయ్యాయి. సర్పంచ్‌గా తల్లి కాంపల్లి కోటమ్మ, 4వ వార్డు మెంబర్‌గా కొడుకు దావీదు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఏర్పడింది .



## సత్యశోధక్ సమాజ స్ఫూర్తితో కుల నిర్మూలనకు పాటుపడదాం

**జూలూరుపాడు, మహా:** మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ స్ఫూర్తితో కుల నిర్మూలనకు పాటుపడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు జాటోత్ కృష్ణ పిలుపునిచ్చారు. సత్యశోధక్ సమాజ్ ఏర్పడి 152 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్తని అన్నారు. బ్రాహ్మణాధిపత్య సమాజంలో దళితులను వెనకబడిన వర్గాలను తీవ్రంగా అణచివేస్తున్న సమయంలో, ఆ అణచివేతలకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే పోరాడరని తెలిపారు. సావిత్రిబాయి పూలేకి చదువు నేర్పి బాలికల కోసం భారతదేశంలో మొట్టమొదట పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అనేక సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పూలే పోరాటాలు నిర్వహించారని తెలిపారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగ 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సంస్థను ఏర్పరిచారని తెలిపారు. కార్యక్రమంలో ఏదులాపురం గోపాలరావు, బానోతు ధర్మ, లింగాల వీరభద్రం, తోటకూరి నరేష్, ధనవంతురావ్, ఇరప రాజు, ఈరు, సర్దార్, నాగేశ్వరరావు, బాబు, వెంకన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డల ఆత్మగౌరవం... సంస్కృతి ప్రతీక బతుకమ్మ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 మహా:** తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని గోళ్ల శ్రీనివాస్ రావు, బాలిన కృష్ణంరాజు అన్నారు.సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా సోమవారం మండల లోని భైరవునిపల్లి గ్రామంలో మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.... మహిళలు సమిష్టిగా బతుకమ్మ ఆడటం వల్ల సాంఘిక ఐక్యతా బలపడుతుంది అని అన్నారు.పకృతి ప్రసాదించిన తంగేడు,గునగ బంతి మరియు రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి మహిళలు ఆట పాటలతో పండుగా చేసుకోవడం కన్నులపండుగగా ఉంది తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కనకబండి సీతారాములు,గుండపనేని లక్ష్మణరావు, కనకబండి రామయ్య,నూక హనుమంతరావు, మరికంటి రమేష్,పోలంపల్లి నారాయణ,గండు సైదులు,ముత్యాల వేంకటేశ్వరరావు,మల్లెబోయిన శ్రీనివాస్ రావు,మరికంటి ఉమారాణీ,బుర్ర విజయమ్మ, చిలివేరు రేణుబాబు, బుర్ర నాగభూషణం, గోపి ఉపేందర్,ఆలేటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



07
FOLLOW: @ANNTELUGU
30-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## ప్రజలు ఆశీర్వదిస్తే ఎంపీటీసీగా సేవలను అందిస్తా



**కారేపల్లి, మహా:** కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆశీస్సులతో సింగరేణి 2 ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు తాను సిద్ధముగా ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సపావట్ నాగులు నాయక్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. బీసీలకు 42% రాజకీయ రిజర్వేషన్లు కల్పించడానికి ఆయన స్వాగతించారు. ఈ క్రమంలో సింగరేణి టు ఎంపీటీసీ ఎస్టీ రిజర్వుడు కావడంతో ఈసారి ఎన్నికల్లో ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో ఉండి ప్రజల ఆశీర్వాదంతో తప్పకుండా గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాలలో ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి, అనేక సందర్భాల్లో పేదవారు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి అండగా నిలబడే క్రమంలో తోచినంత సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాలతో ఇప్పటికే ప్రజల యోగ క్షేమాలలో భాగస్వాముడిగా ఉండి ముందుకు నడుచు కుంటున్నట్లు ఆయన తెలిపారు. మధ్యతరగతి కుటుంబం నుండి అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యేగా పనిచేస్తున్న రాందాస్ నాయక్ రాజకీయాల్లో తనకు ఆదర్శం అని అన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన రాయల



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 మహా:** మండలం లోని కోరట్లగూడెంకు చెందిన ఇటీవల మృతి చెందిన ఇరువురు యువకులు కుటుంబాలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సోమవారం రాత్రి పరామర్శించారు. గ్రామానికి చెందిన బచ్చలకూరి మనోజ్, ప్రసాద్ లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకుని మృతుల కుటుంబాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలలో ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి రామాలయం ఆలయ ఆవరణలో సద్దుల బతుకమ్మ సంబరాలను ఆడబిడ్డలతో కలిసి బతుకమ్మ పూజించి ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆడబిడ్డలు 9 రోజులు తీరక పువ్వులతో బతుకమ్మలను పేర్చి ఘనంగా పూజించి ఆడి పాడి తొమ్మిదవ రోజు వారి నీటిలో వదిలేస్తారు ఈ కార్యక్రమంలో కోయగూడెం మాజీ సర్పంచ్ ఉమా సురేందర్ కాంగ్రెస్ నాయకులు బోడ మంగీలాల నాయక్ రెడ్యానాయక్ సరిత మధు రెడ్డి సురేష్ లక్ష్మయ్య పాల్గొన్నారు

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

## స్థానిక ఎన్నికల కోసం బాలెట్ బాక్సులు

- పోలింగ్ కేంద్రాలు పూర్తిగా ఏర్పాటు
- జిల్లాలో ఎంపీటీసీ, జడ్పిటిసిలకు రెండు విడుతలలో, గ్రామపంచాయతీ ఎన్నికలను 3 విడతల్లో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం
- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్



**భద్రాద్రి బ్యూరో, మహా:** స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదిని, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్, ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ నిర్వహణ తదితర అంశాలపై ఎస్పీలు, జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఎన్నికల నియమావళి అనుసరిస్తూ ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు రెండు విడతలలో జరుగుతాయని వివరించారు. ఈ మేరకు బ్యాలెట్ బాక్సులు ఎన్నికల సిబ్బంది నియామకం మొదటి విడత శిక్షణ తరగతులు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు అవసరమైన అన్ని బాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం వంటి ఏర్పాట్లలో పూర్తిస్థాయిగా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గలీజ్ బస్టాండ్‌పై స్పందించిన ఎమ్మెల్యే

## మహా దినపత్రిక కథనానికి స్పందన




**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ సమస్యలకు నిలయంగా నిలిచిన విషయం అందరికీ తెలిసిందే. బస్టాండ్ సమస్యలపై ఈనెల 28వ తేదీన మహా దినపత్రికలో "గలీజ్ బస్టాండ్" అనే కథనం ప్రచురితమైన విషయం పాఠాలకు విధితమే. ఈ కథనం సోషల్ మీడియాలో హల్ చల్ అయింది. కొంతమంది సామాజిక కార్యకర్తలు తమ వాట్సాప్ లో స్టేటస్ గా పెట్టుకోవడంతో చర్చనీయాంశంగా మారింది. గలీజ్ బస్టాండ్ కథనం స్థానిక ఎమ్మెల్యే దృష్టికి పోవడంతోనే ఆయన స్పందించి సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ను సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేసినట్లుగా పలువురు చర్చించుకోవడం గమనార్హం.



మహా ఎఫెక్ట్

# ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వీడాలి

- నిర్వహణలోపం వల్లే బస్టాండులో అసౌకర్యాలు
- సిబ్బందిని వేధించడం మాని సౌకర్యాలకల్పనపై దృష్టిపెట్టండి
- నూతన బస్టాండ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాము
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే



**భద్రాద్రి బ్యూరో, మహా:** అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణలోపంవల్లే ఆర్టీసీ బస్టాండు అసౌకర్యాలకు నిలయంగా మారిందని అధికారులు తీరు మార్చుకొని సౌకర్యాల మెరుగుపై దృష్టి సారించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును అయన ఆకస్మికంగా సందర్శించారు. అసౌకర్యాలపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండుకు నిత్యం వేలాదిమంది ప్రయాణికులు వాచిపోతుంటారని త్రాగునీటి సౌకర్యం మరుగుదొడ్ల నిర్వహణ లోపం ఆవరణ పారిశుద్ధ్యలోపం స్పష్టంగా కనిపిస్తోందని దీన్ని సరిచేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సిబ్బందిని వేదించడంపైనే దృష్టి సారిస్తున్న విషయం తనదృష్టికి వచ్చిందని దీన్ని సరిచేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు అందితే చర్యలకు సిఫారసు చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బస్టాండు నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధుల కోసం ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని త్వరలో నిధులు మంజూరవుతాయని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్, ఆర్టీసీ అధికారులు వున్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. సింగరేణి కార్మికులు, కుటుంబ సభ్యులు, గ్రామ గ్రామాన వాడవాడల మహిళలు కలిసి సద్దుల బతుకమ్మలతో నిండైన ఆనందాన్ని పంచుకున్నారు. పూలతో పరిమళించే వాతావరణంలో దేవతారాధనతో పాటు మహిళలు పాడిన బతుకమ్మ పాటలు ఆధ్యాత్మిక శోభను చాటాయి. పసిడి వర్ణపు గన్నేరు పువ్వు నుంచి పూలరాజు తంగెడు వరకు అందమైన పూలతో ముస్తాబు చేసిన బతుకమ్మలు చూడగానే భక్తి ఉత్సాహాలను రేకెత్తించాయి.సమితి సింగారం పంచాయతీ పరిధిలోని శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. స్థానిక మహిళలతో కలిసి భక్తి గీతాలుగా వినిపించిన బతుకమ్మ పాటలకు లయబద్ధంగా స్టెప్పులు వేసి ఆ ప్రాంగణాన్ని సందడితో నింపారు. ఆలయ పరిసరాల్లో పాడిన బతుకమ్మ పాటలు, జానపద గీతాలు ఆధ్యాత్మిక కాంతిని విరజిమ్మాయి. ఎమ్మెల్యే పాయం రాకతో కోదండ రామా లయంలో వాతావరణం మరింత ఉత్సాహంగా మారగా, మహిళలు పూలదండలు సమర్పించి దేవతను ఆరాధిం చారు. మణుగూరు పట్టణంలోని మేధార బస్తి ప్రాంతంలో బతుకమ్మ సంబరాలు హర్షాతిరేకంగా జరిగాయి. పూలతో రమణీయంగా అలంకరించిన బతుకమ్మలను ప్రత్యేకంగా ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ బహుమతులను న్యాయవాది చిర్ర సరస్వతి, కుర్మ విజయరావు లతోపాటు ఆ ప్రాంత పెద్దలు పంపిణీ చేశారు. బహుమతుల పంపిణీ అనంతరం మహిళలు బతుకమ్మ చుట్టూ వలయంగా ఏర్పడి, భక్తి పరవశంతో పాటలు పాడి, ఆధ్యాత్మికతతో కూడిన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలను విజయవంతం చేసిన నిర్వాహక కమిటీ సభ్యులు జూమ్ సత్యనారాయణ, కురుమళ్ళ శ్రీనివాస్, మహేష్ లకు అతిధులు అభినందనలు తెలిపారు. మణుగూరు చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్బిఐ సెంటర్ ప్రధాన రహదారిపై బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఈ బతుకమ్మ సంబరాలను వీక్షించారు.

## 19వ డివిజన్లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**ఖమ్మం మహా:** దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు బతుకమ్మ తొమ్మిదవ రోజు ఆఖరి రోజు కనుక సద్దుల బతుకమ్మ సంబరాలు 19వ డివిజన్లో పంచాక్షరి దుర్గా నవరాత్రి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో కమిటీ వారు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 11 అడుగుల బతుకమ్మను పేర్చి మహిళలు అందరూ బతుకమ్మ ఆటపాటలతో కోలాటాల సందడితో డీ జే లు మారు మ్రోగంగా సుమారు 100 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంటే అతిశయోక్తి కాదు, ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు జవ్వాజి వీరాంజనేయులు, మల్లికార్జున్, నాగేశ్వరరావు, ఉపేందర్, ఆదర్శ్, సాయి సందీప్, శ్రీకాంత్, సాయి, ప్రసాద్, సందీప్, సాయి ,ఆదిత్య, అఖిల్, భార్గవి, స్వాతి, చందన, సరస్వతి, చందన, ప్రసన్న, లావణ్య, పూజ ,సుహాసిని, మేఘన, త్రివేణి, స్రవంతి, శ్రీదేవి మల్లికా గాయత్రి జాహ్నవి విద్య తదితరులు పాల్గొన్నారు.

## మురిపించిన సద్దుల బతుకమ్మ సంబరాలు





**కొత్తగూడెం టౌన్, మహా:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత 23వ వార్డు 55వ డివిజన్ కూలీ లైన్లో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు జరిగాయి. ఈ బతుకమ్మ వేడుకల్లో పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు అక్కలు చెల్లెమ్మలు అమ్మలు కుటుంబాలు బంధువులతో కలిసి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. బతుకమ్మ సంబరాలలో మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి.ఆర్.యు.సి.సి మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలందరికీ, వార్డు ప్రజలందరికీ మహిళా సోదరీమణులకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు







**జూలూరుపాడు, సెప్టెంబర్ 29, (మహా):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం, ఆడబిడ్డల ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ వేడుకలలో భాగంగా సోమవారం మం డల వ్యాప్తంగా పల్లెల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబురాన్ని అంటాయి. భక్తిశ్రద్ధలతోటి తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, వెళ్లి రా బతుకమ్మ మళ్లీ రా అంటూ ఆటపాటల తో గౌరమ్మను మహిళలంతా వేడుకు న్నారు. సద్దుల బతుకమ్మ వేడుకలతో పల్లెలన్నీ విరబూసిన పూల తోటలుగా వికసించా యి. బతుకమ్మ డీజే పాటలతో ఆడబిడ్డల ఆటలతో గ్రామాలన్నీ మార్మోగి పోయా యి.